TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com
హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 26 శనివారం, మే 4, 2024 కంప్లిమెంటరీ కాపీ పేజీలు : 4

## రిజర్వేషన్ల రద్దు వ్యవహారం పట్టని బిఆర్ఎస్



బిఆర్ఎస్ అంటేనే బిల్లా రంగాల పార్టీ సిరిసిల్ల సభలో సిఎం రేవంత్ విమర్శలు

2లో...

## చెప్పానుగా.. కొత్త సీటు వెతుక్కుంటారని

- భయపడకు.. పారిపోకు.. రాహుల్‌కు మోదీ కౌంటర్
- కేంద్రంలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీకి దూరదృష్టి
- కొరవడిందని ప్రధాని విసుర్లు



2లో...



## నా బస్సు యాత్రతో కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు

- అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు
- సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు
- అమిత్ షా ప్రచారాలపై ఇసి ఎందుకు ఆంక్షలు పెట్టదు
- రామగుండం నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్

2లో...



## 'పట్టభద్రుల' ఉప ఎన్నికకు ఐదు నామినేషన్లు..


**నల్లగొండటౌన, మే 3:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ (ఎమ్మెల్సీ)ఉపఎన్నిక స్థానానికి రెండో రోజైన శుక్రవారం ఐదుగురు అభ్యర్థులు ఏడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న(చింత పండు నవీనకుమార్) రెండు సెట్లు,స్వతంత్ర అభ్యర్థులుగా మాధవపెద్ది వెంకట్‌రెడ్డి ఒక సెట్,చాలిక చంద్రశేఖర్ రెండు సెట్లు నామినేషన దాఖలు చేశారు. అలయన్స డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా ఈడ శేషగిరిరావు, తెలంగాణ సకల జనులపార్టీ అభ్యర్థిగానందిపాటి జానయ్య ఒక్కోసెట్ నామినేషన దాఖలు చేశారు. నామినేషన పత్రాలను కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సీహెచ మహేందర్ జీకి అందజేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి

- అభ్యర్థిత్వం ఖరారు చేసిన కెసిఆర్
- తీన్మార్ మల్లన్నపై పోటీచేయనున్న ఏనుగుల రాకేశ్ రెడ్డి
- నామినేషన్ దాఖలు చేసిన తీన్మార్ మల్లన్న



2లో...



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ముంబై,మే3 : కొద్ది రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు దిగి వస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం ఆందోళనకరంగానే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు జాప్యం అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధానిలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.350 తగ్గి రూ.72 వేల వద్ద ముగిసిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,350 పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.83,500 వద్ద స్థిరంగా కొనసాగుతున్నది. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో కొనసాగడంతోపాటు మధ్యప్రాచ్యంలో హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలు తగ్గాయి. దీంతో ఇన్వెస్టర్లు తమకు ఆల్టర్నేటివ్ పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పరిగణిస్తున్నారని సౌమిల్ గాంధీ వెల్లడించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర స్వల్పంగా పెరిగి 26.50 డాలర్ల వద్ద ముగిసింది. మరోవైపు, మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూన్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్స్ తులం ధర రూ.100 తగ్గి రూ.70,636 వద్ద ముగిసింది.

## అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పిండి

ఎన్నికల ప్రచారంలో మాజీస్పీకర్ పోచారం



2లో...



## రాయబరేలిలో రాహుల్ నామినేషన్

వెంట ఖర్గే, సోనియా, ప్రియాంక

అమేథీ, రాయబరేలిపై కాంగ్రెస్ సస్పెన్స్ ముగింపు

అమేథీలో కిశోరి లాల్ శర్మ అభ్యర్థిత్వం


2లో...

## ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న...

- భారీగా ర్యాలీతో వచ్చి నామినేషన్
- కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరుల హాజరు
- ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న



2లో...



## చీర్యాల్ లక్ష్మీ నరసింహ్మాస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### కనుల పండువగా స్వామివారి ఊరేగింపు

కీసర, మే3: సంకల్ప సిద్దిగా పేరుగాంచిన చీర్యాల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో యాదగిరిగుట్ట ప్రధాన అర్చకుడు శ్రీ లక్ష్మీనృసింహ గాయత్రి వేద విద్యాపరిషత్ ఆచారత్వమున ఆలయచైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులచే బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. శుక్రవారం మొదటి రోజు ఉదయం బాల భోగం, స్వామివారి నవకలశ అభిషేకం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము,రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అగ్నిప్రతిష్ఠ, మాధ్యాహ్నికారాధన, మహానివేదన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, సాయమారాధన,దివ్యప్రబంధ పారాయణం, సుదర్శనయాగం, అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉత్సవమూర్తులను ప్రత్యేక వాహనంలో చీర్యాల్ గ్రామంలో ఊరేగించారు.



## నిర్మాత బండ్ల గణేష్‌పై క్రిమినల్ కేసు నమోదు

**హైదరాబాద్, మే, 3 :** సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. హీరా గ్రూప్ చైర్మన్ నౌహిరా షేక్ తన ఇంటిని బండ్ల గణేష్‌కు రెంట్‌కు ఇచ్చారు. నెలకు రూ. లక్ష అద్దె. అయితే కొంతకాలం బండ్ల గణేష్ ఇంటి రెంట్ చెల్లించడం లేదట. ఈ విషయమై ఆయనను నౌహిరా షేక్ నిలదీయగా బండ్ల గణేష్ రౌడీలతో తనను బెదించాడని ఆమె ఫిర్యాదులో వెల్లడించారు. అంతేకాదు ఇంట్లోకి కూడా రాబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆమె ఆరోపించారు. తనఇంటిని ఖాళీ చేయాలని అడిగినందుకు ఫిబ్రవరి 15న తనను బెదిరించారని పేర్కొనారు. అంతేకాదు రాజకీయ నాయకుల, గుండాల సహాయంతో తన ఇంటిని బండ్ల గణేస్ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాదు ఆ ఇంటిలో బండ్ల గణేస్ అసాంఘిక కార్యక్రపాలకు పాల్పడుతున్నారని,ఫోర్జరీ డాక్యుమెంట్లతోతనఇంటిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని చెప్పింది.

## రిజర్వేషన్ల రద్దు వ్యవహారం

# పట్టని బిఆర్ఎస్

### బిఆర్ఎస్ అంటేనే బిల్లా రంగాల పార్టీ సిరిసిల్ల సభలో సిఎం రేవంత్ విమర్శలు



మొదటి పేజీ తరువాయి

సిరిసిల్ల,మే3: బీజేపీ రాజ్యాంగం మారుస్తామంటే బీఆర్ఎస్ ఎందుకు స్పందిస్తలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు . బీఆర్ఎస్ అంటేనే బిల్లారంగాల సమితి..హరీశ్, కేటీఆర్ లు బిల్లారంగాలని విమర్శించారు. ఖార్ఖానాకు పోయిన కారును తూకానికి అమ్మాల్సిందేనని కామెంట్ చేశారు. అందుకే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తుండని విమర్శించారు. సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో సీఎం రేవంత్ రడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధాని అయ్యాక గుజరాత్ తప్ప ఏనాడు తెలంగాణను పట్టించుకోలేదని అన్నారు. పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలని బీజేపీ ఆలోచన చేయలేదని చెప్పారు.

బండి సంజయ్, వినోద్ రావులు తెలంగాణకు ఏమి తేలేదు, ఏమి చెయ్యలేదని తెలిపారు. డిసెంబర్‌లో జరిగినవి సెమీఫైనల్స్..బీఆర్ఎస్ ను బొంద పెట్టినమని రేపు జరగబోయేలో మోదీ, అమిత్ షాలను ఓడించాలని సూచించారు. మోదీ తెలంగాణకు రావాల్సిన హక్కులపై నిర్లక్ష్యం వహించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేసిన మోదీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. రాజ్యాంగం మార్చేందుకు రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుంటే ట్విట్టర్ టిల్లు ఎందుకు ప్రశ్నించట్లేదని ఫైర్ అయ్యారు. రాజ్యాంగాన్ని మార్చాలని 2020 లోనే మోదీ, కేసీఆర్ ఇద్దరు ఒకటేనని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దుచేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లకు పట్టిన చీడను వదిలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ కేడీ కలిసి సర్కార్ పైన కుట్రలు చేస్తున్నారని పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. నల్లమల్ల అడవి నుంచి వచ్చామని అంత ఆశామాశిగా పోమని అన్నారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌ను గెలిపించండని కోరారు.

## చెప్పేనుగా.. కొత్త సీటు

# వెతుక్కుంటారని

- భయపడకు.. పారిపోకు..
  రాహుల్‌కు మోదీ కౌంటర్
- కేంద్రంలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీకి
- దూరదృష్టి కొరవడిందని ప్రధాని విసుర్లు



మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అమేథీ స్థానాన్ని వీడి ఆయన.. రాయ్‌బరేలీ నుంచి పోటీకి సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ జరిగిన ఓసభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చారు. బెంగాల్‌లో జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. ఓడిపోతానన్న భయంతోనే రాహుల్ గాంధీ అమేథీ స్థానాన్ని విడిచి వెళ్లినట్లు ప్రధాని ఆరోపించారు. రాహుల్‌కు ఒక విషయం చెప్పాలనుకుంటున్నానని, డరో మత్.. భాగో మత్ అని ప్రధాని అన్నారు. భయపడవద్దు.. పారిపోవద్దు అని మోదీ పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారును రాహుల్ పదేపదే విమర్శించారు.

ఈడీ, సీబీఐ లాంటి సంస్థలతో దాడు చేస్తున్నట్లు ఆయన ఆరోపిస్తూ.. ఎవరూ భయపడవద్దు అంటూ పేర్కొన్నారు. అయితే రాహుల్ చేసిన ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ఆయనకే ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ విమర్శలు చేశారు. సోనియా గాంధీని కూడా ఆయన వదల్లేదు. తల్లీకొడుకులు ఇద్దరూ తమస్థానాన్ని వదలివేసి పారిపోయినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆ పార్టీకి చెందిన పెద్ద నేత కూడా పోటీ చేయదని చెప్పానని, ఆమె భయంతో పారిపోయారని, రాజస్థాన్‌కు వెళ్లి రాజ్యసభ నుంచి పోటీ చేశారని మోదీ అన్నారు. వయనాడ్‌లో కూడా రాహుల్ ఓటమి ఖరారు అవుతుందని, ఓటింగ్ ముగిసిన తర్వాత రాహుల్ మూడవ సీటు గురించి ప్రయత్నం మొదలుపెడుతారని, అమేథీలో ఓటమి భయం వల్ల..రాయ్‌బరేలీకి వెళ్లారని, భయపడవద్దు అంటూ దేశం అంతా తిరుగుతూ చెబుతున్న ఆ నేతలకు తానో విషయాన్ని చెప్పాలని భావిస్తున్నానని, మీరెవరూ భయపడవద్దు అని, ఎవరూ పారిపోవద్దు అని కాంగ్రెస్ నేతకు మోదీ కౌంటర్ ఇచ్చారు.

## అబద్దాల కాంగ్రెస్‌కు

# బుద్ధి చెప్పండి..

### ఎన్నికల ప్రచారంలో మాజీస్పీకర్ పోచారం

మెదక్,మే3 : అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు.


ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రూ. 500 అదనంగా ఇచ్చి పంట కొనుగోలు చేస్తామని, పంటలకు నిరంతరాయంగా కరెంట్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతులు అప్పు లేకుండా వ్యవసాయం చేసే స్థాయికి ఎదుగాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ రైతు బంధును ప్రారంభించారని వెల్లడించారు. పరిపాలన చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికల్లో పోటి చేస్తున్నానని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి నిధులు సాధించి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిలకడ లేని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి, అబద్దాలు చెప్పే వ్యక్తి రఘునందన్ అని విమర్శించారు.

## నా బస్సు యాత్రతో

# కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు





### అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు అమిత్ షా ప్రచారాలపై ఇసి ఎందుకు ఆంక్షలు పెట్టదు బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి

రామగుండం,మే3: నాబస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి.ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి

### అభ్యర్థిత్వం ఖరారు చేసిన కెసిఆర్ తీన్మార్ మల్లన్నపై పోటీచేయనున్న ఏనుగుల రాకేశ్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన తీన్మార్ మల్లన్న



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,మే3 :నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి పేరు ఖరారైంది. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా చింతపండు నవీవ్ అలియస్ తీన్మార్ మల్లన్న పేరు ప్రకటించారు. ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికలు వచ్చాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మే 2 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ మే 9 వరకూ కొనసాగనుంది. మే 13వ తేది వరకూ నామినేషన్ల ఉప సంహరణ గడువు ఉండగా, ఈ నెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## ఎమ్మెల్సీగా నామినేషన్

# వేసిన తీన్మార్ మల్లన్న

### భారీగా ర్యాలీతో వచ్చి నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి హాజరు ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న





మొదటి పేజీ తరువాయి

నల్లగొండ,మే3 : జర్నలిస్ట్, కాంగ్రెస్ యువనేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను, తన కుటుంబం పేరిట ఉన్న మొత్తం ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చి సంచలనానికి తెరలేపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయం తీసుకున్నారు. తనకున్న రూ. 1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రకటించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న చెప్పిన పని చేసి చూపించారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) శుక్రవారం నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఏ రాజకీయ నాయకుడు చేయని పని చేసి చూపించారు. తాను రాజకీయాల్లోకి అడుగుపెడితే తన పేరిట, కుటుంబం పేరు మీదున్న ఆస్తులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చి, పాలిటిక్స్‌లోకి వస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్సీగా నామినేషన్ వేసే సమయంలో తమ కుటుంబం మొత్తం ఆస్తులను బాండ్ పేపర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తనపై గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఆఫీసుపై దాడులు జరిగినా వెనకడుకు వేయని తత్వం తీన్మార్ మల్లన్నది. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషినని నిరూపిస్తూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు తన కుటుంబం మొత్తం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చారు. తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టైమ్ ఇస్తే పత్రాలు సమర్పిస్తానని తెలిపారు.

పారదర్శకంగా రాజకీయాలు చేయాలని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. కానీ తీన్మార్ మల్లన్న, మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ ఓట్లు చీల్చారు. కానీ చివరికి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,49,005 ఓట్లు రాగా, గెలిచిన అభ్యర్థి పల్లాకు 1,61,811 ఓట్లు పోలయ్యాయి. సొంతంగా బరిలోకి దిగినా తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ భారీగానే ఓట్లు వేశారు. కానీ ఏ పార్టీ సపోర్ట్ లేకపోవడంతో కేవలం 3 శాతం ఓట్ల తేడాతో చింతపండు నవీన్ ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిచెందారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ ఓటమి కోసం గతంలో పోరాటం చేసిన ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఛాన్స్ ఇచ్చింది. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో తీన్మార్ మల్లన్న బరిలోకి దిగుతున్నారు.

# రాయబరేలిలో రాహుల్ నామినేషన్

### వెంట ఖర్గే, సోనియా, ప్రియాంక అమేథీ, రాయబరేలిపై కాంగ్రెస్ సస్పెన్స్ ముగింపు అమేథీలో కిశోరి లాల్ శర్మ అభ్యర్థిత్వం



**రాయబరేలి/న్యూఢిల్లీ,మే,3:**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్ రాయబరేలి నుంచి తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాయబరేలి లోక్‌సభ సీటుకు నామినేషన్ దాఖలుకు గడువు ముగియడానికి ఒక గంట ముందు రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అమేథీ, రాయబరేలిపై సస్పెన్స్‌కు శుక్రవారం ఉదయం తెర దించింది. గడచిన రెండు దశాబ్దాలుగా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించి రాయబరేలి స్థానానికి రాహుల్ అభ్యర్థిత్వాన్ని పార్టీ ప్రకటించింది. పొరుగున ఉన్న అమేథీ స్థానానికి గాంధీ కుటుంబ సన్నిహితుడు కిశోరి లాల్ శర్మను తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. రాహుల్ గాంధీ 2019లో అమేథీ నియోజకవర్గంలో ఓడిపోయారు. కానీ ఆయన కేరళలోని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన ఈ దఫా కూడా ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న రాయబరేలి నియోజకవర్గంలో నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రాహుల్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా ఉన్నారు. రాహుల్ బావగారు రాబర్ట్ వాద్రా కూడా ఆయన వెంట ఉన్నారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వారి కుటుంబం వెంట వెళ్లారు. ఆ నేతలు ముందు అమేథిలోని ఫుర్సత్‌గంజ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ తరువాత వారు పొరుగున ఉన్న రాయబరేలికి వెళ్లారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇండియా కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల కార్యకర్తలు రాహుల్‌కు అభినందనలు తెలియజేసేందుకు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. తన తల్లి సోనియా గాంధీ, నాన్నమ్మ ఇందిరా గాంధీ, తాత ఫిరోజ్ గాంధీ గతంలో ప్రాతినిధ్యం వహించిన రాయబరేలి స్థానం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారు. కాగా, రాయబరేలిలో తమ అభ్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రకటించింది. ఆయన 2019 లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీ చేతుల్లో ఓడిపోయారు. రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ చిత్రాలతో పోస్టర్లను గురువారం సాయంత్రం అమేథి జిల్లా గౌరీగంజ్‌లోని కాంగ్రెస్ కార్యాలయానికి తీసుకువచ్చారు.

## సంపాదకీయం

శనివారం, మే 4, 2024

# పని గంటలపై పోరాటం ఇంకా ముగియలేదు!

10, 12, 14, 15, 16 గంటలుగా మారడం ఏమిటి? భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణి ఉన్నది. ఈ రోజు కార్మిక పోరాటం జీతభత్యాల వరకే పరిమితం కాక, పని గంటల సమస్యపై కూడా దృష్టి సారించాల్సి ఉంది. కార్మికుణ్ణి 'మాట్లాడే యంత్రం'గా దిగజార్చిన పెట్టుబడిదారీ యుగనీతిపై ఓ తిరుగుబాటు బావుటా మే డే! కార్మికుణ్ణి కూడా మనిషిగానే చూడాలంటే, అతడు/ ఆమె రోజుకు ఏఏ విధులకు ఎన్నెన్ని గంటల్ని కేటాయించాలో నిర్వచించింది మేడే పోరాటం. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, మరో 8 గంటలు తన కోసం. ఈ ఆఖరిది ఆచరణలో వినోదం కోసం. లేదా కుటుంబ జీవితం కోసం. ఇదే అత్యంత ప్రాధాన్యత గలది. అదే 1886లో ప్రధానంగా పొందిందీ, నేడు ప్రధానంగా కోల్పోయేదీ! రోజుకు 24 గంటలు. దాన్ని మూడు సమ భాగాలు చేస్తే 8 గంటలౌతుంది. ఓ 8 గంటలు పెట్టుబడిదార్ల వద్ద పని కోసం. ఇంకో 8 గంటలు పని ద్వారా కోల్పోయిన శరీర శక్తిని తిరిగి పొందేందుకు నిద్రకోసం. మరో ముఖ్యమైన 8 గంటలు తన కోసం. అంటే కార్మికుడి కోసం. ఆచరణలో కుటుంబం కోసం. అదే సాంఘిక జీవితం. సోషల్ లైఫ్. ఓ మనిషిగా కార్మికుణ్ణి మార్పుకు గురి చేసే ముఖ్యమైన ప్రక్రియ అదే! మనిషికి అవసరమైన 8 గంటల నిద్రా కాలాన్ని కూడా పారిశ్రామిక వర్గం కబ్జా చేసిన దశ ఉంది. అది కార్మికవర్గాన్ని 'టాకింగ్ టూల్'గాబీ 'లివింగ్ యానిమల్'గా ఫ్యాక్టరీల్లో 16 గంటలకు మించి పని చేయించింది. ఫలితంగా ఆకలి, రోగాల కంటే, నిద్ర చాలని కారణంగా అకాల మరణాలు జరిగిన దశ ఒకటుంది. అలా మరణించిన వారిని పశువుల శవాల్లా అవతలకు ఈడ్చివేసి రిజర్వుడ్ నిరుద్యోగులతో పని చేయించుకుంది. అలా పెట్టుబడిదారీ వ్యవస్థ మానవ శవ రాశుల పునాది మీద బలపడింది. 1789 ఫ్రెంచ్ విప్లవం, 1886 మేడే పోరాటం మధ్య 97 ఏళ్ల వ్యవధి ఉంది. శతాబ్ది తేడాలో సంభవించిన రెండు ప్రాపంచిక ఘటనలు రెండు భిన్నమైన మానవ విలువల్ని అందించిన నేపథ్యం ఉంది. ఈ రెండింటికి కర్త పాత్రను మొదట సందర్భంలో రైతాంగం, తర్వాతి సందర్భంలో కార్మికవర్గం చేపట్టి విజయవంతం చేశాయి. ఆ కాలాల్లో వాటికి ఏఏ వర్గాల జనం కర్తలుగా మారినా, అవి అందించిన ఫలితాలు మాత్రం అంతిమంగా ఆనాటి సగటు సమాజాల విలువలుగానే మారాయి. ఆ విలువలను కోల్పోయే ప్రమాదం ఏర్పడితే ఆ నిర్దిష్ట వర్గాల ప్రజల వరకే పరిమితం కాకుండా మొత్తం ప్రజలు కూడా నష్టపోతారు. ఈ వెలుగులో మరో 8 గంటల పని దినానికి ఎదురయ్యే నేటి ప్రమాదం పట్ల సకల రంగాల ప్రజల్ని అప్రమత్తం చేయాల్సి ఉంది. మేడే పోరాటంతో దక్కిన 8 గంటల పని దినం కార్మికుణ్ణి మనిషిగా మార్చింది. పని, నిద్ర పోగా మరో 8 గంటలు కార్మికవర్గానికి దక్కింది. దీంతో భార్యాబిడ్డలతో కార్మికవర్గం సామాజికంగా వినోదభరిత జీవితాన్ని పొందింది. తద్వారా కార్మికుడు యంత్రంగా కాక, మనిషిగా రూపొందాడు. ఈ మరో 8 గంటల సాంఘిక జీవితం కార్మికవర్గాన్ని పూర్తి స్థాయిలో మార్చివేసింది. వినోద జీవితం గడపడానికి సమయం దొరికిన తర్వాతనే నాటి ప్రజలందరి వలెనే తమ భార్యాబిడ్డలతో కార్మికవర్గం వీధుల్లో, పార్కుల్లో, వినోద క్రీడల్లో, పండగ పబ్బాలలో, సంబరాలలో, గ్రంథాలయాల్లో భాగమైంది. తన పూర్వ పశుబంధం స్థానంలో కొత్తగా మనిషిబంధం రూపొందింది. ఏ నిర్వచనాన్ని ఎవరు ఎలా ఇచ్చినా, వాస్తవ ఆచరణలో నాటి కార్మికుణ్ణి యాంత్రిక జీవితం నుండి వేరు పరిచింది మేడే పోరాటమే. మేడే పేరు వింటే ఎర్రజెండా రెపరెపలు, జండా గద్దెలు, స్థూపాలంకరణలు, విప్లవ గానాలు, పోరాట నాదాలు, కార్మిక ప్రదర్శనలు, శ్రామికవర్గ కవాతులు, ప్రభాత భేరీలు, ఉద్వేగభరిత ప్రసంగాలు గుర్తుకు వస్తాయి. ఇంతకంటే భిన్నమైన మానవీయ కోణం కూడా మేడేలో దాగి ఉంది. దాన్ని ప్రాచుర్యంలోకి తేవడం నేటి తక్షణ, ప్రధాన కర్తవ్యం. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో నిజానికి 8 గంటల పనిదినం క్రమక్రమంగా 7 గంటల, 6 గంటల, 5 గంటల, 4 గంటల పనిదినంగా మారాలి. కానీ 8 నుండి 10, 12, 14, 15, 16 గంటలుగా మారడం ఏమిటి? కోవిడ్‌లో 12 నుండి 14 కోట్ల మంది వలస కార్మికుల వెతలు లోకం ఎదుట బహిర్గతమైనవి. భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణి ఉన్నది. శారీరక శ్రమ చేసే కార్మికవర్గం మాటే కాదు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగవర్గం మాట కూడా ఇదే! ఈ మానసిక శ్రమ చేసే ఉద్యోగ వర్గాలతో సైతం గతం కంటే ఎక్కువ గంటల పని చేయించే స్థితి ఏర్పడింది. ఇదెక్కడి వరకు వెళ్లిందంటే ఉన్నత విద్యావంతులే కాక, సాంకేతిక నిపుణులై అధిక రాబడి గల సాఫ్ట్‌వేర్ వంటి ఉద్యోగులు సైతం నేడు అధిక సమయం పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా ఐటి ఉద్యోగవర్గపు సాంఘిక జీవితం తీవ్ర కల్లోలభరితమవుతున్నది. వారు మానసిక రోగులుగా మారుతున్న దుస్థితిని చూస్తున్నాం. వారి వైవాహిక కుటుంబ జీవితంపై దుష్ప్రభావం పడుతోంది. ఎంత జీతాలు వచ్చినా సాంఘిక జీవితాన్ని కోల్పోతే సుఖం ఏమిటి? ఈ రోజు కార్మిక పోరాటం జీతభత్యాల వరకే పరిమితం కాక, పని గంటల సమస్యపై కూడా దృష్టి సారించాల్సి ఉంది.

# జై శ్రీరామ్ వద్దు జై భీమ్ ముద్దు





జై శ్రీరామ్ కాదు జై భీమ్ అనాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దళిత సభలో హాట్ కామెంట్స్ చేశారు.

### - దళిత సభలో మానకొండుర్ ఎమ్మెల్యే కవ్వంపల్లీ సత్యనారాయణ హాట్ కామెంట్స్

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శుక్రవారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కంవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ, జై శ్రీరామ్ కాదు జై భీమ్ అందం అని పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరము కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ,తాను రిజర్వేషన్ల ద్వారానే డాక్టర్ అయ్యానని, ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానని తేల్చి చెప్పారు. రిజర్వేషన్లు ఇప్పటికీ అవసరమేనని ఆయన అన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజలంతా సుఖంగా ఉండడానికి ఇండ్లను ఇచ్చారని, భూములను సైతం ఇవ్వడం జరిగిందని, అసైన్డ్ భూములు దళితులకు పంచారని తేల్చి చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం మాత్రం దళితులను దళిత బంధు పేరుతో నమ్మించి మోసం చేసిందని, దళితులకు భూములు ఇవ్వ కుండా అణగదొక్కారని విమర్శించారు. దొర ఆలోచనలను, నియంత పాలనను అంతం చేయాలని ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు . ప్రజాస్వామ్యం మనగడ దెబ్బతింటుందని, పోరాటం చేసే సమయం ఆసన్నం అయిందని, పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నియంత పాలన కొనసాగుతుందని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వాలను పడగొట్టడం బర్రఫ్ చేయడం బిజెపి ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పే బిజెపికి ఎందుకు ఓటేయాలో ఒక్కసారి దళితులంతా ఆలోచించాలని కోరారు. ఈ సమావేశం మండల బెజ్జంకి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు అధ్యక్షతన జరగగా కనగండ్ల జ్యోతి ,మానాల రవి, జనగాం శంకర్ ,లింగాల లక్ష్మణ్, లింగాల శ్రీనివాస్ ,జేరిపోతుల మధు, చింతకింది పరిసరాలు , మల్లికార్జున్, మహంకాళి ప్రవీణ్ , డీలర్ రాజు పెక్కుమంది దళితులు పాల్గొన్నారు.

# బండి ఎంపీగా చేసిందేమి లేదు

### - యువత ను రెచ్చగొట్టడమే సంజయ్ ఎజెండా
### - ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలు
### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ : రామడుగు

బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో ఐదేళ్లలో చేసింది ఏమీ లేదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. శుక్రవారం రామడుగు మండలంలోని వెదిర,వెలిచాల, కొక్కెరకుంట, వన్నారం, రుద్రారం, రంగసాయి పల్లె,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుకు మద్దతుగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని,ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని,ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితం ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వచ్చే ఆగస్టు 15 లోపు మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రజలు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కులం,మతాల పేరుతో ప్రజలను యువతను రెచ్చగొట్టడం తప్ప, పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. స్థానికుడు సౌమ్యుడు అయిన రాజేందర్రావును గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతారని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని శబదం చేశారు. ప్రజల మధ్యనే ఉంటూ, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, ఎంపీపీ జవ్వాజి హరీష్, సింగల్ విండో చైర్మన్ ఒంటెల మురళి కృష్ణారెడ్డి, వెన్నం రాజ మల్లయ్య, పులి ఆంజనేయులు గౌడ్, బండపల్లి యాదగిరి,నేరెళ్ల ఆంజనేయులు, కాడే శంకర్, తాజా మాది సర్పంచులు, ఎంపిటిసిలు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతూల్ కుమార్ ఆంజన్ మృతి రైతంగా పోరాటాలకు తీరని లోటు

### - బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతూల్ కుమార్ ఆంజన్ అకాల మృతి రైతంగా పోరాటలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో అతూల్ కుమార్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షతులై క్షత్రియ కులంలో సంపన్న కుటుంబంలో పుట్టి అతూల్ కుమార్ చిన్న తనంలోనే విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడుగా పనిచేసి విద్యార్థి, యువజన రంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి సిపిఐ పార్టీలో జాతీయ నాయకత్వ స్థాయి వరకు ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. అలాగే పార్టీ బలోపేతం తో పాటు ప్రజా సంఘాలపై ద్రుష్టి సారించి అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి గా పని చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర అమలు కోసం, స్వామి నాతన్ సిఫారసుల అమలు కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు చేసి లక్షలాది మంది రైతులకు అండగా నిలిచారని అన్నారు. కేంద్ర నరేంద్రమోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెస్తే నల్ల చట్టలకు వ్యతిరేకంగా రైతులను వారి పంట పొలాల్లో కూలీలుగా మార్చవద్దని ఢిల్లీ సరి హద్దుల్లో జరిగిన విరోచిత పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చగా ఏర్పడి రైతుచట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనిక్కి తీసుకోవడం లో క్రీయశీలక పాత్ర పోషించారని సృజన్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ నాయకులు ఎగుర్ల మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం....

# ఇంటింటా ప్రచారం

### - వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి
### - ఇల్లంతకుంట మండల వైస్ ఎం.పి.పి సుదగోని శ్రీనాథ్ గౌడ్





తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట (బెజ్జంకి)

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇల్లంతకుంట వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో మాజీ సర్పంచ్ బిలవేణి పర్శరాములు తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.. ఈ సందర్బంగా వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరాడు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ అని అన్నారు.. 2014 నుండి 2019 వరకు 102 చర్చల్లో 550 కి పైగా అత్యధిక ప్రశ్నలు అడిగిన వ్యక్తి వినోద్ కుమార్ , కరీంనగర్ కి స్మార్ట్ సిటీ తెచ్చి వెయ్యి కోట్ల రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేసింది వినోద్ కుమార్ కరీంనగర్ చుట్టూ జాతీయ రహదారులను తీసుకు వచ్చింది వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ని అన్ని విధాల అభివృద్ధి చేసే నాయకుడు వినోద్ కుమార్ అన్నారు. పని చేసే నాయకుడినే ప్రజలు ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బిలవేణి పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల పర్శరాములు, నాయకులు బుచ్చిరెడ్డి, గాదె కనుకయ్య, కొమ్ము కనకయ్య, దాము అంజయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిక



తెలంగాణా క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

సిద్దిపేట జిల్లా యాదవ యువజన విభాగం నాయకులు ఇస్కిల్ల సాగర్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. శుక్రవారం బెజ్జంకి లో సాగర్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోగా, మండల పార్టీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవెని పోచయ్య, రావుల నర్సయ్య, రోడ్డ మల్లేశం, ఐలెని శ్రీనివాస్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, ఇస్కిల్ల ఐలయ్య, గుబిరే చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడేది ఎఐవైఎఫ్



తెలంగాణా క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఎఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల ఎఐవైఎఫ్ కార్యదర్శి దొంతరవేణి మహేష్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ అంతరం సిద్దిపేట జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు మాట్లాడుతూ ప్రజల పక్షాన ఆది నుండి ఉంటూ నిరుద్యోగ యువతీ యువకుల కొరకు పోరాటం చేస్తుంది ఒక్క ఎఐవైఎఫ్ మాత్రమే నని అభిప్రాయపడ్డారు. తాము భగత్ సింగ్, చేగువేరాలను స్ఫూర్తిగా తీసుకొని యువత కొరకు పోరాటాలు చేస్తున్నామన్నారు . అనేక సమరశీల పోరాటాలు, ఉద్యమాలు, ఐక్య కార్యాచరణ కమిటీలతో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, కుంభం రాములు, బాలమాల్లు, కటుకూరి నరేష్, అలీ , రోడ్డ చరణ్ , పండుగ పర్శరాములు , సంగెం క్రిష్ణ, అంతటి సురేశ్ , రూపేష్ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ ను గెలిపించండి - రాష్ట్ర అభవృద్ధికి తోడ్పడండి



తెలంగాణా క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించి అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని బెజ్జంకి మండలం లోని గుండారం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రచారం నిర్వహించి, ఉపాధి కూలీల చెంతకు చేరి , కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షలు ఒగ్గు దామోదర్ , మండల పార్టీ అధ్యక్షుడు ముక్కి. రత్నాకర్ రెడ్డి తో పాటు పలువురు గుండారం కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

## అనుమానస్పద స్థితిలో ఎక్సైజ్ ఎస్ఐ కాళి ప్రసాద్ మృతి



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కాళి ప్రసాద్(58) అనుమానాస్పదంగా శుక్రవారం మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసాద్ గత మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వచ్చారు. ఎల్లారెడ్డిపేటలో తను కిరాయికి నివాసం ఉంటున్న ఇంట్లో మిగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఇక్కడికి వస్తున్నట్లు సమాచారం మృతునికి భార్య పిల్లలున్నారు. మృతికి సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న తన డిపార్ట్ మెంట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్, బిజెపి లకు....

# ఓట్లు వేసి మోసపోకండి





### - బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లీ వినోద్ కుమార్

తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట (బెజ్జంకి)

మాయమాటలు...మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మోసం చేసిందని....ఇప్పుడు బీజేపీ దేవుడి పేరు చెప్పి గారడీ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని..... పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని....ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తేల్చి చెప్పారు. ఆయన శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గములోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటేస్తే కొట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లేస్తే విధ్వంసం చేస్తారని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి కావాలో, విధ్వంసం కావాలో తేల్చుకోవాలని పిలుపును ఇచ్చారు. పదేళ్ళ పాలనలో బీజేపీ చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో బుడ్డ పైసా కూడా అభివృద్ధి చేయలేదని అన్నారు. మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిందని, 2లక్షల రైతురుణమాఫీ, కళ్యాణలక్ష్మీ లక్షతో పాటు తులం బంగారం, మహిళలకు2500, ఉచిత సిలిండర్, రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, పెన్షన్ 4000, వంటి హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం నోరుమెదపడం లేదని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాలని కోరినారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రాజెక్టులు ఎండి కరువు వచ్చిందని, పదేళ్ల కేసీఆర్ పాలనలో పచ్చటి పంటలు కనిపిస్తే.... కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పొలాలు, నెర్రెలు బారిన ప్రాజెక్టులు కనిపిస్తున్నాయని, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఆరు గ్యారెంటీలు అనే అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. స్థానిక ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ చేసిందేమీ లేదని, ఐదేళ్లలో ఇల్లంతకుంట ముఖం కూడా బండి సంజయ్ చూడలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. దేవుడి పేరుతో బండి సంజయ్ ఓట్లు అడుగుతున్నాడని, బండి సంజయ్ కి ఓట్లు వేసి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు తిరుపతి రెడ్డి, అనంతరెడ్డి,ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ వేణురావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, గడ్డం నాగరాజు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఘు,బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్శిటీ విద్యార్థి రోహిత్ కేసు మూసివేత




**హైదరాబాద్ :** యూనివర్సిటీల్లో దళితుల పట్ల వివక్ష చూపుతున్నారంటూ 2016 జనవరిలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు దారితీసిన హెచ్‌సీయూ విద్యార్థి వేముల రోహిత్ వేముల ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వేముల రోహిత్ దళితుడు కాదని, అతడి అసలు కులం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అందుకే ఈ కేసును మూసివేస్తున్నామంటూ తెలంగాణ హైకోర్టులో పోలీసులు కేసు మూసివేత పిటిషన్ దాఖలు చేశారు.

వేముల రోహిత్ కుటుంబానికి చెందిన కుల ధృవీకరణ పత్రాలను ఫోర్జరీ చేశారని, రోహిత్ దళితుడని చెప్పేందుకు ఆధారాలు లేకపోవడంతో కేసును మూసివేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఈ పోలీసుల పిటిషన్‌పై దిగువ స్థాయి కోర్టులో అప్పీలు చేసుకోవచ్చని వేముల రోహిత్ కుటుంబానికి హైకోర్టు సూచించింది. దీంతో ఈ కేసులో నిందితులుగా ఉన్న సికింద్రాబాద్ మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ అప్పారావు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతో పాటు పలువురు ఏబీవీపీ నేతలు సహా ఈ కేసులో నిందితులకు పోలీసులు ఉపశమనం కల్పించినట్టయ్యింది. కాగా కులం స్టేటస్‌ని జిల్లా కలెక్టర్ మాత్రమే నిర్ణయించగలరని సీనియర్ అడ్వకేట్ ఏ.సత్య ప్రసాద్ చెప్పారు. కులం స్టేటస్‌ని పోలీసులు నిర్ణయించలేరని అన్నారు. పోలీసులు రోహిత్ ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేయకుండా అతడి కులంపై దృష్టి సారించారని విమర్శించారు.

**ఎలా వ్యక్తీకరించాలో అర్థం కావడం లేదు: వేముల రోహిత్ తమ్ముడు**

ఈ కీలక పరిణామంపై వేముల రోహిత్ సోదరుడు రాజా స్పందిస్తూ.. పోలీసుల వాదన అసంబద్ధమైనదని వ్యాఖ్యానించారు. తన భావాలను ఎలా వ్యక్తీకరించాలో అర్థం కావడంలేదని నైరాశ్యం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలవాలని తమ కుటుంబం భావిస్తోందని రాజా తెలిపారు. కుల ధృవీకరణ అంశంపై 2017లో పోలీసులు విచారణను నిలిపివేశారని, 15 మంది సాక్షులు తమ వాంగ్మూలాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాగా వేముల రోహిత్ ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనలకు దారితీసిన విషయం తెలిసిందే. దళితుల పట్ల యూనివర్సిటీల్లో వివక్ష కొనసాగుతోందంటూ విద్యార్థులు అప్పట్లో నిరసనలు వ్యక్తం చేశారు.

## వాగేశ్వరీ ఫార్మసీ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి కారణం ఎవరు ?

### - కళాశాల ఒత్తిడా లేక ఇతర కారణాల తెలియ రావాల్సి ఉంది?


తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తిమ్మాపూర్ (బెజ్జంకి)




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఫార్మసి కళాశాలలో డి ఫార్మసీ విద్యార్థిని శివప్రియ శుక్రవారం ప్రైవేట్ హాస్టల్ బిల్డింగ్ రెండో అంతస్థు పై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అదే సమయం లో చుట్టుపక్కల ఉన్న వారు గమనించి హుటాహుటిన కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్టు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన శివ ప్రియ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో డిఫార్మసీ సెకండ్ ఇయర్ చదువుతోంది. కళాశాల పక్కనే లక్ష్మిత అనే ప్రైవేట్ హాస్టల్ లో ఉంటూ కళాశాలకు వెలుతోంది. ఈ రోజు ఉదయం సమయంలో రెండో అంతస్థు నుండి దూకడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించి. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సబ్జెక్ట్ లో పెయిల్ అవడమా లేక కళాశాలలో వేధింపుల పూర్తి సమాచారం తెలియాల్సిఉంది. గత సంవత్సరం సబ్జెక్ట్ లో ఫెయిల్ అయితే ఇప్పుడు సుసైడ్ చేసుకోవాల్సిన అవసరం ఎం ఉందని వారి కుటుంబసభ్యులు అంటున్నటూ సమాచారం ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సింది. ప్రస్తుతం శివప్రియ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. తల భాగంలో బలంగా గాయాలయ్యాయి. దీంతో బ్లడ్ క్లాట్ అయిందని వైద్యులు వెల్లడించారు. కాలు, దవడ పళ్ళు కూడా విరిగినట్లు నిర్ధారించారు.

## టీడీపీ వల్లే పెన్షన్ కష్టాలు : బొత్స

విజయనగరం చీపురుపల్లిలో నిన్న జరిగిన స్వర్ణాంధ్ర సాకార సభలో టీడీపీ నేత బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. బాలకృష్ణ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ని కష్టపడి చదువుతున్నాడని విమర్శించారు. బాలకృష్ణ నువ్వు చెప్పింది కరెక్టేనా? నీ చేసిన ఆరోపణలపై చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను? నువ్వు సిద్ధమా అని బాల కృష్ణకు బొత్స నారాయణ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఉన్న విద్యావ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని%ూ% టోఫెల్, ఇంగ్లీషు మీడియం వంటి విధానాలతో కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి పేదవాడికి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీ విద్యా విధానాన్ని ప్రధానమంత్రి అకడమిక్ అడ్వైజర్ కమిటీ ప్రశంసించిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంస్కరణలు ఎన్టీఆర్ హయాంలో, చంద్రబాబు కాలంలో వచ్చాయా? అతను ప్రశ్నించారు. టీడీపీ దుర్మార్గులు వేసిన



పిటిషన్ వల్లనే వృద్ధులు, వికలాంగులకు ఫించన్ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెలలో 33 మంది వృద్ధులు చనిపోయారని, ఫించన్ దారుల ఉసురు ఖచ్చితంగా కొడుతుందన్నారు. దుర్మార్గుల దుర్బుద్ధి వల్ల ఫించన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు. భూమి యజమానులకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడానికి ల్యాండ్ టైట్లింగ్ చట్టం ఏర్పాటు చేశామని అన్నారు. భూసేకరణ చట్టం కోర్టులో ఉందని, కోర్టు తీర్పు తర్వాతే దాని అమలుపై ఆలోచిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేస్తే జిరాక్స్ కాపీలు ఇస్తామని టీడీపీ నేతలు భయపెడుతున్నారు. నెరపూరితమైన ఆలోచనలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. ఎన్నికల తర్వాత ఇలాంటి దుష్ప్రచారం చేసేవారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాన్ని ఆపండి

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

మండల కేంద్రమైన బెజ్జంకిలోని సర్వే నంబర్లు 614 సిఏ/1/2 మరియు 614/సీడీ లోని వివాదాస్పద స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని వాటిని ఆపివేయాలని బెజ్జంకి ఎంపీడీవోకు కర్ర రమేష్ రెడ్డి వినతి పత్రం సమర్పించి , పనులను ఆపి వేయాలని కోరినారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు గత నెల 22న, బెజ్జంకి ఎంపీడీవోకు సైతం అక్రమ కట్టడం ఆపివేయలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వివాదాస్పద స్థలం విషయంలో మాత్రం బెజ్జంకి కార్యదర్శి ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించినారు. ఈ విషయమై కలెక్టర్ కు మరియు ఎంపీడీవోకు ఫిర్యాదు కూడా చేశానని తెలిపారు. ఆ సమయంలో పనులను ఆపివేయగా, శుక్రవారం పనులు మొదలు పెట్టడంతో మళ్లీ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై బెజ్జంకి ఎంపీఓ విష్ణును వివరణ కోరగా. ఈ నిర్మాణ పనులను ఈరోజు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై సిద్దిపేట డిపిఓ కు నివేదిక ఇచ్చామని, పరిశీలన జరిగేంతవరకు పనులను ఆపివేస్తున్నట్లు స్పష్టం చేశారు.